## క్లుప్తంగా

### ప్రశాంతంగా ప్రవేశ పరీక్ష

**కొండమల్లేపల్లి :** గురుకుల పాఠశాలలో ఆరో తరగతి నుంచి 9వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం ఆదివారం నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. స్థానిక ఎస్సీ బాలికల గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలో మొత్తం 525మంది విద్యార్థులకు గాను 443 మంది విద్యార్థులు హాజరైనట్లు పరీక్ష కేంద్రం సీఎస్ విజయలక్ష్మి తెలిపారు.

### బీజేపీ పట్టణ కమిటీ ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్



**హాలియా :** బీజేపీ హాలియా పట్టణ కమిటీ ప్రధాన కార్యదర్శిగా పట్టణానికి చెందిన చిట్టిమళ్ల శ్రీనివాస్ నియమితులైయ్యారు. జిల్లా అధ్యక్షుడు కంకనాల శ్రీధర్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం పట్టణంలో నిర్వహించిన ఆ పార్టీ సమావేశంలో చిట్టిమళ్ల శ్రీనివాస్‌ను బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ నియామక పత్రాన్ని ఆ పార్టీ నేతలు ఆయనకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ చలమల వెంకట్‌రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ నంద్యాల ప్రవీణ్, అనుముల మండల అధ్యక్షుడు శంకర్, ప్రధాన కార్యదర్శి పట్నం నాగరాజు పాల్గొన్నారు.

### బీటీ రోడ్డు పనుల సర్వే పరిశీలన

**అడవిదేవులపల్లి :** మండలంలోని బంగారు కుంట తండా– చింతచెట్టుతండాల మధ్య రోడ్డు పనుల సర్వేను ఎంపీపీ ధనావత్ బాలాజీ నాయక్, జెడ్పీటీసీ కుర్ర సేవ్యా నాయక్ ఆదివారం పరిశీలించి మాట్లాడారు. ఆయా తండాల మధ్య రెండు కిలో మీటర్ల మేర చేపడుతున్న రోడ్డు నిర్మాణానికి రూ.కోటీ 80లక్షలలు మంజూరయ్యాయని తెలిపారు. వారి వెంట ఆర్‌అండ్‌బీ ఏఈ సతీష్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీను, సర్పంచ్ కొత్త మర్రెడ్డి, ఎంపీటీసీ క్రాంతికృష్ణకాంత్, బీఆర్ఎస్ నాయకులు బాలు, చింటు, స్వామి, నరేష్, శ్రీను ఉన్నారు.

### స్టడీ మెటీరియల్ పంపిణీ



స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్న అనిల్

**గుర్రంపోడు :** ఏకే ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని నడికూడ గ్రామంలో ఆదివారం నిరుద్యోగ యువతకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏకే ఫౌండేషన్ చైర్మన్ కట్టబోయిన అనిల్ మాట్లాడుతూ గ్రూప్ 4, గ్రూప్ 3, గ్రూప్ 2 , కానిస్టేబుల్ ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతున్న యువతకు ఏకే ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ అందించనున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సత్తార్, మాజీ సర్పంచ్ జానయ్య, బీసీ సంఘం మండల నాయకుడు వడ్డగోని గంగాధర్ గౌడ్, నాయకులు వడ్డగోని యాదగిరిగౌడ్, రమేష్, సంజీవరెడ్డి, సురేష్, వెంకన్న, లక్ష్మయ్య, ముత్తయ్య, శ్రవణ్ పాల్గొన్నారు.

### భిక్షపతికి దళితరత్న అవార్డు



భిక్షపతికి అవార్డు అందజేస్తున్న మంత్రి

**దేవరకొండ(చందంపేట):** చందంపేట మండల పరిధిలోని పెద్దమూలకు చెందిన ఆల్ ఇండియా సమతా సైనిక్‌దళ్ జిల్లా అధ్యక్షుడు మద్దిమడుగు భిక్షపతి దళితరత్న అవార్డుకు ఎంపికయ్యాడు.మహనీయుల జయంత్యుత్సవాల సందర్భంగా ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. జిల్లాలో గత ఐదేళ్లుగా తాను చేస్తున్న సామాజిక సేవలను గుర్తించి తనను అవార్డుకు ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. అవార్డు ప్రదానంతో తనకు బాధ్యత మరింత పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా సమతా సైనిక్‌దళ్ రాష్ట్ర అధ్యక్షుడు దాసరి లక్ష్మయ్య, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బుర్రి వెంకన్న, ఎల్లయ్య, తదితరులున్నారు.

### క్రీడాస్ఫూర్తిని అలవర్చుకోవాలి

**పెద్దవూర :** యువత క్రీడాస్ఫూర్తిని అలవర్చుకుంటేనే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చునని ఎస్ఐ పచ్చిపాల పరమేష్ అన్నారు. మండలంలోని బసిరెడ్డిపల్లి గ్రామంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతుత్యవాల సందర్భంగా నిర్వహిస్తున్న ఉమ్మడి జిల్లా గ్రామీణ ఇన్విటేషన్ కబడ్డీ పోటీలను శనివారం రాత్రి ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసాలతో పాటు స్నేహభావం పెంపొందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నరాల కొండయ్య, గ్రామస్తులు నరాల ఈదయ్య, ఇంద్రకిరణ్, నరేష్ పాల్గొన్నారు.

# కంకర పోశారు.. వదిలేశారు

- నిలిచిన రోడ్డు విస్తరణ పనులు
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు



మిర్యాలగూడ పట్టణంలో నిలిచిన నల్లగొండ రోడ్డు విస్తరణ పనులు



కంకరపోసి వదిలేసిన చింతపల్లి రోడ్డు

**మిర్యాలగూడ టౌన్ :** పారిశ్రామికంగా రోజు రోజుకు అభివృద్ధి చెందుతున్న మున్సిపాలిటీలో ఒక వైపు పెరుగుతున్న జనాభాతో పాటు మరో వైపు వాహనాల రద్దీని దృష్టిలో ఉంచుకొని పట్టణ పరిసరాల్లో రోడ్డు విస్తరణ పనులను చేపట్టారు. ఈ పనులు నత్తనడకన సాగుతున్నాయి. ప్రధానంగా పట్టణంలో రవీంద్రనగర్, చిల్లాపురం, చింతపల్లి రోడ్డులతో పాటు నల్లగొండ రోడ్డు విస్తరణ పనులు చేపట్టారు. ఆయా రోడ్లల్లో కంకర పోసి పూర్తిగా వదిలివేయడంతో ఈ రోడ్లపై నడవాలంటే నరక యాతన తప్పడం లేదని ప్రజలు వాపోతున్నారు. ద్విచక్రవాహనాలు కంక రోడ్డులో రాళ్ల స్లిప్ అయి ఫల్టీ కొట్టి గాయాలకు గురి అవుతుండగా మరో వైపు ఈ రాళ్ల రోడ్డుతో ద్విచక్రవాహనాలు టైర్లు పగిలిపోతున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**ముందుకు సాగని పనులు**

మిర్యాలగూడ పట్టణ శివారులోని అద్దంకి–నార్కట్‌పల్లి రోడ్డు నుంచి చింతపల్లి రోడ్డులో ఇందిరమ్మ కాలనీ లే అవుట్–1 వరకు సుమారు కిలో మీటర్ల మేర రోడ్డు విస్తరణలో భాగంగా మున్సిపల్ శాఖ–ఆర్‌అండ్‌బీ అధికారులు సంయుక్తంగా రూ.1.40కోట్లతో పనులు ప్రారంభించారు. కంకర పోసి రెండు నెలలుగా ఆ పనులు ముందుకు సాగక పోవడంతో ఈ రోడ్డు గుండా వెళ్లే ఇందిరమ్మ కాలనీ, చింతపల్లి, దుబ్బతండా, మహేశ్వరపురం, గుడూరు క్యాంపు తదితర గ్రామాలకు వెళ్లే వాహనదారులు, పాదాచారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఒక వైపు నల్లగొండ రోడ్డులో రోడ్డుపైనే లారీలు, ట్రాక్టర్లతో పాటు ఇతర వాహనాలను పార్కింగ్ చేయడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తుతుంది. పట్టణంలోని అద్దంకి–నార్కట్‌పల్లి బైపాస్ వై జంక్షన్ నుంచి తడకమళ్ల ఎక్స్ రోడ్డు వరకు రోడ్డు విస్తరణ పనులకు 8 కోట్ల రూపాయలను ప్రభుత్వం కేటాయించడంతో ఈ పనులను జాతీయ రహదారుల సంస్థ విస్తరణ పనులను ప్రారంభించి 13 నెలలు కావస్తుంది. అయినా కూడా నేటి వరకు పనులు పూర్తి కాలేదు.

**పనులు వేగవంతం చేస్తున్నాం**

ఇటీవల కాలంలోనే అద్దంకి–నార్కట్‌పల్లి బైపాసు నుంచి జాతీయ రహదారుల శాఖ ఆధ్వర్యంలో నల్లగొండ రోడ్డుకు ఇరువైపులా పనులను ముమ్మరం చేశాం. అదే విధంగా చింతపల్లి రోడ్డు విస్తరణలో భాగంగా చింతపల్లి రోడ్డులో కొత్త రోడ్డు కొంత ఆలస్యం కావడం వలన మట్టిపోయడంతోపాటు అణచివేత కంకరపోయడం పోశారు. అణిగిన తరువాత కంకరపోయడం నిదానంగా సాగుతున్నాయి.

– సాయిలక్ష్మి, డీఈ మున్సిపల్, మిర్యాలగూడ

## మార్క్సిజమే మానవాళికి శ్రేయస్సు

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

**మిర్యాలగూడ :** మార్క్సిజమే మానవాళికి శ్రేయస్సుకరమైన మార్గమని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం మిర్యాలగూడ మండలంలోని తుంగపాడు గ్రామంలో నిర్వహించిన పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మార్క్సిజం ఉన్న చోట శ్రమ దోపిడీ ఉండదని, సమసమాజ స్థాపన జరుగుతుందన్నారు. అటువంటి మార్క్సిజం సాధన కోసం ప్రతి పార్టీ సభ్యుడు శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ మనుషుల్ని కులాలుగా, మతాలుగా విడగొట్టి మత విద్వేషాలను రెచ్చగొట్టి రాజ్యాంగం స్థానంలో మనువాదాన్ని తీసుకురావాలని చూస్తుందని అలాంటి కుట్రలను తిప్పికొట్టి భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలన్నారు. కేంద్రం ప్రభుత్వరంగ సంస్థలను బలహీనపరుస్తూ ప్రైవేటీకరణ చేసేందుకు ప్రయత్నిస్తుందన్నారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, సీనియర్ నాయకులు రామ్మూర్తి, మండల కార్యదర్శివర్గ సభ్యులు పిల్లుట్ల సైదులు, కందుకూరి రమేష్, గోవిందరెడ్డి, సైదమ్మ, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీను, బాబునాయక్, పేలపోలు శ్రీనివాస్, రామకృష్ణ, వెంకన్న, వెంకటేశ్వర్లు, నాగేశ్వర్‌రావు, మంగా తదితరులు పాల్గొన్నారు.

### టీడీపీ సభ్యత్వ నమోదు

**హాలియా :** అనుముల మండలంలోని పేరూర్ గ్రామంలో టీడీపీ గ్రామ శాఖ అధ్యక్షుడు షేక్ మైబెల్లి ఆధ్వర్యంలో చేపట్టిన ఇంటింటా టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మువ్వా అరుణ్‌కుమార్ ప్రారంభించారు. ముందుగా గ్రామంలో ఏర్పాటు చేసిన టీడీపీ జెండాను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. అనుముల మండల టీడీపీ ఉడ్తూరి నరసింహారెడ్డి పర్యవేక్షణలో నిర్వహించిన కార్యక్రమంలో నిడమనూరు మండల టీడీపీ అధ్యక్షుడు మంద తిరుపతయ్య, సీనియర్ నాయకులు రమణారెడ్డి, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వెంకన్న, నాయకులు రామారావు, సత్యం, కోటయ్య, సత్యనారాయణ, శ్రీను, ఎస్‌కె ఫాతిమా బేగం తదితరులు ఉన్నారు.

## సమన్వయంతో పనిచేయాలి



మాట్లాడుతున్న ఎంపీపీ మాధవరం సునీత

**డిండి :** ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని ఎంపీపీ మాధవరం సునీతా జనార్దన్‌రావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి హాజరై ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా గతంలో నిర్వహించిన సమావేశం దృష్టికి తెచ్చిన సమస్యలు ఏ ఒక్కటి కూడా పరిష్కారం కాలేదని పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు సర్వసభ్య సమావేశంలో పేర్కొనగా సంబంధితాధికారుల నుంచి ఎలాంటి సమాధానం రాకపోవడంతో ఎంపీపీ ఆయా శాఖాలాధికారుల పని తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ వాటర్ సరిగా సరఫరా కాకపోవడంతో తాగునీటికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని డిండి సర్పంచ్ మేకల సాయమ్మ కాశన్న సమావేశం దృష్టికి తీసుకవచ్చారు. దీంతో ప్రస్తుతం వేసవికాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాగునీటి ఎద్దడి నివారణ చర్యలు చేపట్టాలని, జనాభాకనుగణంగా మిషన్ భగీరథ నీటిని సరఫరా చేయాలని ఎంపీపీ సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ దేవేందర్‌రావు, తహసీల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీఓ గిరిబాబు, ఎంపీఓ శ్రావణ్‌కుమార్, ఏఓ హేమలత, పీహెచ్‌సీ వైద్యురాలు శైలి, పీఆర్‌ఏఈ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ అభివృద్ధే లక్ష్యం



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్

**మిర్యాలగూడ టౌన్ :** మున్సిపాలిటీలో అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని 36వ వార్డు సుందర్‌నగర్‌లో మున్సిపల్ జనరల్ నిధుల కింద రూ.25లక్షల వ్యయంతో చేపడుతున్న బ్రిడ్జి నిర్మాణంతో పాటు కాలువలు, రోడ్ల నిర్మాణ పనులకు మున్సిపల్ చైర్మన్ భార్గవ్ శంకుస్థాన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే భాస్కర్‌రావు సహకారంతో అన్ని వార్డుల్లో అభివృద్ధి చేసి ఆదర్శ మున్సిపాలిటీగా తిర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు. వార్డుల్లో ప్రజలు పరిసరాల శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మున్సిపాలిటీని గ్రీన్ సిటీగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. మున్సిపాలిటీని రాజకీయాలకు అతీతతంగా అభివృద్ధి చేస్తానని అన్నారు. అదే విధంగా పట్టణ ప్రజలు ఆస్తి పన్నుల బకాయిలు, నల్ల పన్నులను చెల్లించి అభివృద్ధికి అన్నీ విధాలుగా సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్ గౌడ్, నాయకులు అయోధ్య, దుర్గారావు, మల్లయ్య పాల్గొన్నారు.

## చివరి ధాన్యపు గింజ వరకూ కొనుగోలు చేస్తాం

- ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి



తిరుమలగి రాజవరంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి



మాడుగులపల్లి : ధాన్యం కొనుగోళ్లను ప్రారంభిస్తున్న సర్పంచ్, పీఏసీఎస్ డైరెక్టర్



త్రిపురారం : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మార్కెట్ చైర్మన్ మర్ల చంద్రా రెడ్డి

**తిరుమలగిరి(నాగార్జునసాగర్) :** రైతులు పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. మండలంలోని రాజవరంలో కొత్తపల్లి సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆదివారం ప్రారంభించి మాట్లాడారు. రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. రైతులను ఏలాంటి ఇబ్బందులకు గురి చేయకుండా తేమ శాతాన్ని బట్టి ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కాంటా వేయాలని సూచించారు. రైతు సంక్షేమం కోసం పనిచేస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి రైతులు అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ రిక్కల మధుసుధన్‌రెడ్డి, వైస్ చైర్మన్ గజ్జల శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ పోలేపల్లి సైదమ్మ అంజి, మాజీ ఎంపీపీ అల్లి పెద్దిరాజు, బీఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు బొల్లేపల్లి రమణరాజు, పీఏసీఎస్ డైరెక్టర్లు బాలు నాయక్, సత్యం ,శ్రీనివాస్‌రెడ్డి, నాగయ్య, సర్పంచులు బాణావత్ కైకాబాష్టా నాయక్, జ్యోతిశంకర్ నాయక్, ఉప సర్పంచ్ కిషోర్, మాజీ ఎంపీటీసీ పెద మైసయ్య, నాయకులు పుల్లంరాజు, మల్లయ్య, నర్సింహా, శ్రీను, గురి లింగం, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

**సద్వినియోగం చేసుకోవాలి**

**మాడుగులపల్లి :** ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ బొర్రాజు సైదమ్మసైదులు అన్నారు. మండలంలోని చెరువుపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం ప్రారంభించి ఆమె మాట్లాడారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకోవాలని సూచించారు. ప్రభుత్వం ఏ–గ్రేడు ధాన్యానికి రూ.2,060, బీ–గ్రేడు ధాన్యానికి రూ.2,040 మద్దతు ధర చెల్లిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కో–ఆప్షన్ సభ్యుడు మోసిన్ అలీ, పీఏసీఎస్ చైర్మన్ రాములుగౌడ్, డైరెక్టర్ అరుణ, రైతుబంధు సమితి గ్రామాధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

**ధాన్యాన్ని మద్దతు ధరకు అమ్ముకోవాలి**

**త్రిపురారం :** రైతులు ధాన్యాన్ని మద్దతు ధరకు అమ్ముకోవాలని నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రా రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని మాటూర్, వస్త్రాం తండా, లచ్య తండా గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వరుస క్రమంలో కాంటలు పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. రైతులు ధాన్యాన్ని ప్రభుత్వ నిబంధనల ప్రకారం తీసుకవచ్చి మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనుముల పాండమ్మ, జెడ్పీటీసీ ధనావత్ భరతీ, ఎంపీపీ గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ధనావత్ భాస్కర్ నాయక్, ఏపీఎం అశోక్ కుమార్, కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు ధనావత్ వెంకటర్రాం, గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

**నేడు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం**

**పెద్దవూర :** మండల కేంద్రంలోని పీఏసీఎస్, మండలంలోని పులిచర్ల గ్రామంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను నేడు ఎమ్మెల్యే నోముల భగత్ ప్రారంభించనున్నట్లు పీఏసీఎస్ చైర్మన్ గుంటుక వెంకట్‌రెడ్డి ఆదివారం తెలిపారు. రైతులు ఇళ్ల వద్దనే ధాన్యాన్ని ఆరబెట్టుకుని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని సూచించారు.

## రైతుల సమస్యలను పట్టించుకోని ప్రభుత్వం



వేములపల్లి ఐకేపీ కేంద్రంలో స్నానం చేస్తూ నిరసన వ్యక్తం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే రేపాల

**వేములపల్లి :** రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మాజీ ఎమ్మెల్యే రేపాల శ్రీనివాస్ ఆరోపించారు. శనివారం రాత్రి మండల కేంద్రంలోని ఐకేపీ కేంద్రంలో ఆయన బస చేసి ఆదివారం ఉదయం లేచి అక్కడే స్నానం చేసి రైతులతో కలిసి అల్పాహారం చేశారు. అనంతరం ఆయన రైతులు తీసుకొచ్చిన ధాన్యం రాశులపై నల్ల జెండాలను పాతి నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. ప్రభుత్వం స్పందించి ఐకేపీ కేంద్రాలకు రైతులు తీసుకొచ్చిన ధాన్యానికి కాంటాలు నిర్వహించాలని లేనిపక్షంలో రైతులతో కలిసి ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లింగయ్య, ఆదిరెడ్డి, సైదులు, వెంకన్న పాల్గొన్నారు.

## మహిళలపై అఘాయిత్యాలను ఖండించాలి



నాగార్జునసాగర్ : కమలానెహ్రూ ఆస్పత్రిలో దీపికను పరామర్శిస్తున్న ఐద్వా నేతలు

**హాలియా :** మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను ఖండించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి కోరారు. ఆదివారం స్థానికంగా ఆమె విలేకరులతో మాట్లాడారు. మిర్యాలగూడ, దేవరకొండ రెవెన్యూ డివిజన్‌లలో మహిళలు, దళితులు, గిరిజనులు, పేదలపై ఎక్కువగా దాడులు జరుతున్నాయని, పటిష్టమైన చర్యలు సక్రమైన కౌన్సిలింగ్ లేకపోవడమే దీనికి కారణమన్నారు. తిరుమలగిరి(సాగర్) మండలం కొంపెల్లి గ్రామంలో జరిగిన ఘటన అత్యంత బాధాకరమని, కొంపెల్లి గ్రామానికి చెందిన దీపికను ఒక వ్యక్తి ప్రేమించి పెళ్లి చేసుకుంటానని నమ్మబలికి గర్భవతి చేయడంతో పాటు దౌర్జన్యానికి దిగాడన్నారు. దీపిక నిందితుడి ఇంటి ముందు మౌన పోరాటానికి దిగి ఐద్వా ఆశ్రయించిందని తాము బాధితురాలికి అండగా ఉంటామన్నారు. జిల్లాలో వరుసగా జరుగుతున్న సంఘటనపై జిల్లా ఎస్పీని కలిసి వివరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి, జిల్లా సహాయ కార్యదర్శి దైద జానకమ్మ, కారంపూడి ధనలక్ష్మి పాల్గొన్నారు.

**భర్త, అత్తమామలను అరెస్ట్ చేయాలి**

**నాగార్జునసాగర్ :** తిరుమలగిరి(సాగర్)మండలం కొంపెల్లి గ్రామానికి చెందిన దీపికను ఆమె భర్త లింగాల సాయి, మామ సైదులు, అత్త లక్ష్మమ్మలు విపరీతంగా కొట్టారని వారిని వెంటనే వారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు వరలక్ష్మి, ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక కమలానెహ్రూ ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న దీపికను ఆమె కూతురును పరామర్శించి మాట్లాడారు. జిల్లాలో ప్రేమ పేరుతో గర్భవతులను చేసి వదిలించుకోవడానికి చూస్తున్న భర్తలపై పెట్టిన కేసులను జిల్లా ఎస్పీ దృష్టికి తీసుక వెళ్లడానికి సోమవారం కలువనున్నట్లు తెలిపారు. వారి వెంట దైదజానకమ్మ, ధనలక్ష్మీలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ మాజీ చైర్మన్‌కు గుత్తా పరామర్శ



రోశయ్యను పరామర్శిస్తున్న మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే భాస్కర్‌రావు

**మిర్యాలగూడ :** ఇటీవల అనారోగ్యానికి గురై పట్టణంలోని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మున్సిపల్ మాజీ చైర్మన్ మెరుగు రోశయ్యను ఆదివారం శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావుతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా గుత్తా రోశయ్య యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, గొంగిడి సైదిరెడ్డి, కందగట్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

**క్రీడాభివృద్ధికి చేస్తున్న కృషి అభినందనీయం**

పట్టణంలో క్రీడల అభివృద్ధికి క్లియో స్పోర్ట్స్ అకాడమీ యాజమాన్యం చేస్తున్న కృషి అభినందనీయమని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డులో గల క్లియో స్పోర్ట్స్ అకాడమీలో బాక్స్ క్రికెట్‌ను ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావుతో కలిసి గుత్తా సుఖేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన కొద్దిసేపు క్రికెట్ ఆడారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదాలను జాగ్రత్తగా ఎదుర్కోవాలి



అగ్నిప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

**హాలియా :** అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు భయంతో ప్రజలు ఏదో ఒక్కటి చేసి ప్రమాదాలు పెద్దవిగా మార్చేందుకు కారణమవుతాయని అలాంటి సమయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని అగ్నిమాపక అధికారి యుగందర్ ప్రసాద్ అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఆదివారం పట్టణంలో విజయ ఆస్పత్రిలో డాక్టర్లు, వైద్య సిబ్బంది, రోగులకు అగ్ని ప్రమాదాలు సంభవించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎక్కడైన అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు వెంటనే 101కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఎండీ నిరంజన్, హుస్సేన్, రామయ్య, సైదానాయక్, రాము పాల్గొన్నారు.

## సర్పంచ్ వెంకటరమణ చౌదరికి తెలుగురత్న అవార్డు

**మిర్యాలగూడ :** మండలంలోని శ్రీనివాస్‌నగర్ సర్పంచ్ భోగవెల్లి వెంకటరమణచౌదరికి తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ సౌతాఫ్రికా, జయహో భారతీయ సంస్థలు తెలుగురత్న అవార్డు వరించింది. ఆదివారం విజయవాడ తుమ్మలపల్లి కళా క్షేత్రంలో నిర్వహించిన వేడుకల్లో ఆంధ్రప్రదేశ్ సెర్ప్ సీఈఓ ఇంతియాస్ ఐఏఎస్, ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం చైర్మన్ విజయబాబుల చేతుల మీదుగా ఆయన అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీనివాస్‌నగర్ గ్రామ పంచాయతీ అభివృద్ధికి ఎనలేని కృషి చేసినందుకు గాను తనకు ఈ అవార్డు దక్కిందని, ముున్ముందు గ్రామంలో మంచి కార్యక్రమాలు చేపట్టి గ్రామాభివృద్ధికి కృషి చేస్తానన్నారు.



అవార్డు అందుకుంటున్న వెంకటరమణ చౌదరి

## మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్

**మాడుగులపల్లి :** ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని సర్పంచ్ మంగ యాదయ్య అన్నారు. మండలంలోని తోపుచర్ల గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముస్లింలకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. సర్వమతసారం ఒక్కటేనని, అందరూ అన్నదమ్ముల భావనతో మెలగాలని సూచించారు. అంతకుముందు పేద ముస్లింలకు మసీదు కమిటీ రంజాన్ తోఫా అందజేసింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కత్తి కనకారెడ్డి, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, నిరంజన్, మసీదు కమిటీ అధ్యక్షుడు జానీమియా, ఉపాధ్యక్షుడు సత్తార్, అమీర్‌సాబ్, ఖాసీం, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



మందులను పంపిణీ చేస్తున్న దాత కట్టా శ్రీనివాస్‌రెడ్డి, జేవీవీ ప్రతినిధులు

**మిర్యాలగూడ టౌన్ :** ఉచిత ఆరోగ్య వైద్యశిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జేవీవీ జిల్లా అధ్యక్షులు రాంపాటి అమరయ్య కోరారు. ఆదివారం పట్టణంలోని హౌసింగ్‌బోర్డులోని నవజ్యోతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో జన విజ్ఞాన వేదిక–మిర్యాలగూడ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. అవసరం ఉన్నవారందరికి నేరేడుచర్లకు చెందిన కట్టా శ్రీనివాస్‌రెడ్డి సహకారంతో రోగులకు ఉచితంగా మందులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిబిరం తిరిగి జూన్ 18న నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యూరోఫిజిషియన్ డాక్టర్ గోపాలం శ్రీమన్నారాయణ, డాక్టర్ జాడీ రాజు, వలంటీర్లు చార్లెస్, నక్క శ్రీనివాస్, సత్యనారాయణ, నసీమా, శోభ, కృష్ణమూర్తి, రామచంద్రయ్య తదితరులున్నారు.

## కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి



జోడో యాత్ర నిర్వహిస్తున్న బీఎల్ఆర్

**మిర్యాలగూడ :** నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని కాంగ్రెస్‌పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బీఎల్ఆర్ అన్నారు. కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో బీఎల్ఆర్ చేపడుతున్న ‘హాథ్ సే హాథ్ జోడో’ యాత్ర ఆదివారం మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లికి చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికలో రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదల కష్టాలు తీరనున్నాయన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిందేమిలేదని, ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్, ఎంపీటీసీ వెంకటమ్మ, నాయకులు మెహబూబ్‌అలీ, రాములు, గాయం ఉపేందర్‌రెడ్డి, జొన్నలగడ్డ శ్రీనివాస్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీసీ నాయకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.